ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :164 గురువారం ఏప్రిల్ 9 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## ఒక్క ఫోన్ కాల్‌తో లక్షలు లూటీ

- ఫేక్ కాల్స్ మోసం
- బ్యాంకు ఖాతాలు ఖాళీ
- ఓటీపీ, కేవైసీ పేరుతో మోసగాళ్ల దందా
- రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలు









ఏప్రిల్ 08 (మనప్రజాప్రతినిధి): దేశవ్యాప్తంగా ఫేక్ కాల్స్ మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. బ్యాంకు అధికారులు, పోలీసుల పేరుతో కాల్ చేసి అమాయక ప్రజలను మోసం చేసే ఘటనలు రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కేవలం ఒక ఫోన్ కాల్‌తోనే లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాల నుంచి మాయం అవుతున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, టెక్నాలజీపై అవగాహన తక్కువగా ఉన్నవారు ఈ మోసాలకు ఎక్కువగా బలవుతున్నారు. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులు ఉపయోగిస్తూ ప్రజలను ఉచ్చులో వేస్తున్నారు. మోసగాళ్లు సాధారణంగా "మీ కేవైసీ అప్‌డేట్ కాలేదు", "మీ ఖాతా బ్లాక్ అవుతుంది", "ఓటీపీ చెప్పండి వెంటనే" అంటూ భయపెట్టి సమాచారాన్ని దోచుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో మొబైల్‌కు లింక్ పంపించి, దానిపై క్లిక్ చేయగానే ఖాతాలోని డబ్బు ఖాళీ అవుతోంది. మరోవైపు, కొందరు తమను తాము పోలీసులుగా, ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులుగా చెప్పి కూడా ప్రజలను బెదిరిస్తున్నారు. ఈ తరహా మోసాలు గ్రామీణ ప్రాంతాల్లో కూడా విస్తరిస్తుండటం గమనార్హం. సైబర్ క్రైమ్ పోలీసుల ప్రకారం, ఇటీవలి కాలంలో నమోదవుతున్న కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఒక్క రోజులోనే కోట్ల రూపాయల మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. బ్యాంకులు, ప్రభుత్వం పలు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, ప్రజల్లో అవగాహన కొరవడటం ప్రధాన కారణంగా మారింది. ముఖ్యంగా ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్ వంటి వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని అధికారులు పదేపదే సూచిస్తున్నారు.

మరోవైపు, ఈ మోసాలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపడుతున్నాయి. సైబర్ క్రైమ్ విభాగాలను బలోపేతం చేయడంతో పాటు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా లేకపోతే నష్టం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అనుమానాస్పద కాల్స్ వచ్చినప్పుడు వెంటనే నిరాకరించడం, సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడం ద్వారా మాత్రమే ఈ మోసాలను అడ్డుకోవచ్చని సూచిస్తున్నారు.

## మల్కాజ్‌గిరిలో ఉద్రిక్తత...




-ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపుపై చిరు వ్యాపారుల నిరసన

-టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు పోలీసుల ఆధ్వర్యంలో భారీ చర్యలు

-సామాన్లు సర్దుకునేందుకు సమయం ఇవ్వాలని బాధితుల ఆందోళన

-ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా ఆక్రమణలు తొలగించక తప్పదని వెల్లడి

2

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దీక్ష విరమణ




-ప్రజల ఆరోగ్యంతో ఆడుకోవద్దని ప్రభుత్వంపై ఆగ్రహం

-పది రోజుల్లో నిర్ణయం మార్చుకోకపోతే లక్ష మందితో ధర్నా

-అఖిలపక్షం కలిసి వస్తే వెనుక ఉండి నడిపిస్తానని వెల్లడి

హుజూరాబాద్, ఏప్రిల్ 8 (మనప్రజాప్రతినిధి): కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేపట్టిన 24 గంటల నిరాహార దీక్ష బుధవారం ఉదయం విజయవంతంగా ముగిసింది. స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చిన ఈ కార్యక్రమంలో ఆయన నిమ్మరసం సేవించి దీక్షను విరమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను పభుత్వం పూర్తిగా ఉపసంహరించుకునే వరకు తన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. జనావాసాల మధ్య ఇటువంటి ప్రాజెక్టులు నిర్మించడం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, ప్రభుత్వం తన మొండివైఖరిని వీడాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం తగదని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. "నాపై కోపం ఉంటే అంబేద్కర్ చౌరస్తాలో ఉరి తీయండి.. కానీ ప్రజల ప్రాణాలతో ఆటలాడొద్దు" అంటూ ఆయన భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల రాబోయే తరాలకు తీరని నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఈ నియోజకవర్గ ప్రతినిధిగా ఉన్నంత వరకు డంపింగ్ యార్డ్‌ను రానివ్వనని, ఇందుకోసం ప్రాణాలైనా అర్పిస్తానని పట్టుబట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ప్రతిపాదనను రద్దు చేయాలని, లేనిపక్షంలో నియోజకవర్గవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమస్యపై జేఏసీ

2

## తెలంగాణలో రక్షణ రంగ పెట్టుబడులకు మొగ్గు



-ప్రజల ఆరోగ్యంతో ఆడుకోవద్దని ప్రభుత్వంపై ఆగ్రహం

-పది రోజుల్లో నిర్ణయం మార్చుకోకపోతే లక్ష మందితో ధర్నా

-అఖిలపక్షం కలిసి వస్తే వెనుక ఉండి నడిపిస్తానని వెల్లడి

హుజూరాబాద్, ఏప్రిల్ 8 (మనప్రజాప్రతినిధి): కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేపట్టిన 24 గంటల నిరాహార దీక్ష బుధవారం ఉదయం విజయవంతంగా ముగిసింది. స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చిన ఈ కార్యక్రమంలో ఆయన నిమ్మరసం సేవించి దీక్షను విరమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం పూర్తిగా ఉపసంహరించుకునే వరకు తన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. జనావాసాల మధ్య ఇటువంటి ప్రాజెక్టులు నిర్మించడం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, ప్రభుత్వం తన మొండివైఖరిని వీడాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం తగదని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. "నాపై కోపం ఉంటే అంబేద్కర్ చౌరస్తాలో ఉరి తీయండి.. కానీ ప్రజల ప్రాణాలతో ఆటలాడొద్దు" అంటూ ఆయన భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల రాబోయే తరాలకు తీరని నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఈ నియోజకవర్గ ప్రతినిధిగా ఉన్నంత వరకు డంపింగ్ యార్డ్‌ను రానివ్వనని, ఇందుకోసం ప్రాణాలైనా అర్పిస్తానని పట్టుబట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ప్రతిపాదనను రద్దు చేయాలని, లేనిపక్షంలో నియోజకవర్గవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమస్యపై జేఏసీ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు ఏకం కావాలని కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా ఇద్దరు పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ ఇన్చార్జి, ఎమ్మెల్సీ బల్మూరి

2

## మంగళగిరిలో కొనసాగుతున్న ప్రజాదర్బార్



-బాధితులకు అండగా మంత్రి నారా లోకేష్

-87వ రోజుకు చేరిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

-సామాన్యుల నుంచి వినతులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి ఆదేశం

-విద్య మరియు ఐటీ శాఖల పరంగా అందిన వినతులపై మంత్రి ప్రత్యేక దృష్టి

మంగళగిరి, ఏప్రిల్ 8 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టిన 'ప్రజాదర్బార్' కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం 87వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. కష్టాల్లో ఉన్న వారికి 'నేనున్నానంటూ' భరోసా ఇస్తున్న లోకేష్, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన సామాన్య ప్రజలు మరియు పార్టీ కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టాలను తీర్చడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలపై విజ్ఞాపన పత్రాలు పట్టుకుని వచ్చిన బాధితులతో మంత్రి లోకేష్ ముఖాముఖిగా మాట్లాడారు. భూ వివాదాలు, పింఛన్లు, వైద్య సహాయం మరియు స్థానిక మౌలిక సదుపాయాల కల్పనపై పలువురు తమ ఆవేదనను వెలిబుచ్చారు. లోకేష్ ప్రతి ఒక్కరి సమస్యను సావధానంగా విని, సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని నిలబెట్టేలా తమ సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుందని బాధితులు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతుండటంపై పార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా విద్య మరియు ఐటీ రంగాలకు సంబంధించిన సమస్యలపై విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో లోకేష్‌ను కలిశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, పాఠశాలల్లో వసతుల కల్పన మరియు కొత్త ఐటీ కంపెనీల ఏర్పాటుపై వారు వినతులు సమర్పించారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే

2

# మల్కాజ్‌గిరిలో ఉద్రిక్తత...

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనప్రజాప్రతినిధి): మల్కాజ్‌గిరి ప్రధాన చౌరస్తాలో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు ప్రక్రియ బుధవారం మధ్యాహ్నం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారస్తులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తుండటంతో ఈ ప్రాంతంలో నిత్యం భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా మల్కాజ్‌గిరి మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నడుమ ఆక్రమణల తొలగింపు చేపట్టారు. అయితే, జేసీబీలతో అధికారులు రంగంలోకి దిగడంతో చిరు వ్యాపారులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తమ జీవనోపాధిని దెబ్బతీయవద్దని అధికారులను అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య గొడవ జరిగి అక్కడ ఉద్రృత వాతావరణం నెలకొంది.అధికారులు ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా హఠాత్తుగా షాపులను తొలగిస్తున్నారని చిరు వ్యాపారులు ఆరోపించారు. తమ సామాగ్రిని తామే తొలగించుకుంటామని, కనీసం సామాన్లు సర్దుకునేందుకైనా కొంత సమయం ఇవ్వాలని వారు అధికారులను వేడుకున్నారు. అధికారులు మాత్రం ఇప్పటికే పలుమార్లు హెచ్చరించినా ఫలితం లేకపోవడంతోనే ఈ చర్యలు చేపట్టాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. పోలీసుల జోక్యంతో వ్యాపారులు తమ వస్తువులను పక్కకు జరుపుకునే వరకు కొంత సమయం వేచి చూశారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది జేసీబీలతో అక్రమ కట్టడాలను మరియు షెడ్లను పూర్తిగా తొలగించారు. ఈ క్రమంలో పోలీసులకు మరియు వ్యాపారులకు మధ్య జరిగిన వాగ్వివాదం వల్ల ఆ ప్రాంతమంతా గందరగోళంగా మారింది.నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఫుట్‌పాత్‌లను క్లియర్ చేయడం అత్యవసరమని అధికారులు పేర్కొన్నారు. పాదచారులకు నడిచేందుకు చోటు లేకపోవడంతో వారు రోడ్డుపైకి వస్తున్నారని, ఇది ప్రమాదాలకు దారితీస్తోందని వివరించారు. ముఖ్యంగా మల్కాజ్‌గిరి చౌరస్తా వంటి రద్దీ ప్రాంతాల్లో ఆక్రమణల వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని తెలిపారు. జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో మళ్లీ ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మరియు జరిమానాలు విధిస్తామని ఈ సందర్భంగా చిరు వ్యాపారులను హెచ్చరించారు. చిరు వ్యాపారుల నిరసనలతో మల్కాజ్‌గిరి రోడ్డుపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ఆందోళనకారులను శాంతింపజేసేందుకు పోలీసులు ప్రయత్నించగా, కొందరు వ్యాపారులు జేసీబీలకు అడ్డుగా పడుకుని తమ నిరసనను వ్యక్తం చేశారు. తమకు ప్రత్యామ్నాయంగా వెండింగ్ జోన్లను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా ఇదే ప్రాంతంలో వ్యాపారం చేసుకుంటున్నామని, ఒక్కసారిగా షాపులు తొలగిస్తే తమ కుటుంబాలు వీధిన పడతాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి విషమించకుండా అదనపు బలగాలను రంగంలోకి దించిన పోలీసులు, ఆందోళనకారులను అక్కడి నుంచి పంపించివేసి ఆక్రమణల తొలగింపును పూర్తి చేశారు.ప్రజా సౌకర్యార్థం చేపట్టిన ఈ చర్యలు అవసరమే అయినప్పటికీ, చిరు వ్యాపారుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు. వారికి నిర్దేశిత ప్రదేశాల్లో వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పిస్తే ఇటువంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా ఉంటాయని అభిప్రాయపడుతున్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం నగరవ్యాప్తంగా అన్ని ప్రధాన మార్గాల్లో ఇదే తరహాలో ఆక్రమణలను తొలగిస్తామని స్పష్టం చేశారు. ఎస్ఆర్ నగర్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో కూడా ఇప్పటికే ఇటువంటి డ్రైవ్‌లు కొనసాగుతున్నాయి. మల్కాజ్‌గిరిలో తాజాగా జరిగిన ఈ పరిణామం చుట్టుపక్కల ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దీక్ష విరమణ

మెదటి పేజీ తరువాయి



ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు ఏకం కావాలని కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా ఇద్దరు పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ ఇన్చార్జి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సహా అన్ని పార్టీల నాయకులు ప్రజల పక్షాన నిలబడాలని కోరారు. అందరూ కలిసి వస్తే తాను వెనుక ఉండి పూర్తి సహకారం అందిస్తానని, హుజూరాబాద్ భవిష్యత్తు కోసం ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తే రాజకీయ పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన సూచించారు.రాబోయే పది రోజుల్లో డంపింగ్ యార్డ్ తొలగింపుపై స్పష్టమైన ప్రకటన రాకపోతే లక్ష మందితో భారీ ధర్నా నిర్వహిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని 107 గ్రామాలు మరియు రెండు మున్సిపాలిటీల ప్రజలను సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. సామాన్య ప్రజలు, మహిళలు, యువత ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. పర్యావరణానికి మరియు ప్రజారోగ్యానికి హాని కలిగించే ఏ చర్యలనైనా అడ్డుకుంటామని, ప్రజాస్వామ్యబద్ధంగా తమ నిరసనను వ్యక్తం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తన 24 గంటల దీక్షను విజయవంతం చేసిన హుజూరాబాద్ ప్రజలకు, మహిళలకు మరియు యువతకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మద్దతు తనలో మరింత ధైర్యాన్ని నింపిందని, ఈ స్ఫూర్తితోనే మున్ముందు పోరాటాన్ని నడిపిస్తానని వెల్లడించారు. డంపింగ్ యార్డ్ అంశంపై ప్రభుత్వం మెడలు వంచే వరకు విశ్రమించేది లేదని భీష్మించుకున్నారు. ఈ దీక్షా ముగింపు సభలో పలువురు స్థానిక నాయకులు పాల్గొని డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రసంగించారు. హుజూరాబాద్ వేదికగా ప్రారంభమైన ఈ నిరసన జ్వాల ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దీక్ష విరమణ

మెదటి పేజీ తరువాయి




వెంకట్ సహా అన్ని పార్టీల నాయకులు ప్రజల పక్షాన నిలబడాలని కోరారు. అందరూ కలిసి వస్తే తాను వెనుక ఉండి పూర్తి సహకారం అందిస్తానని, హుజూరాబాద్ భవిష్యత్తు కోసం ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తే రాజకీయ పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన సూచించారు.రాబోయే పది రోజుల్లో డంపింగ్ యార్డ్ తొలగింపుపై స్పష్టమైన ప్రకటన రాకపోతే లక్ష మందితో భారీ ధర్నా నిర్వహిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని 107 గ్రామాలు మరియు రెండు మున్సిపాలిటీల ప్రజలను సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. సామాన్య ప్రజలు, మహిళలు, యువత ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. పర్యావరణానికి మరియు ప్రజారోగ్యానికి హాని కలిగించే ఏ చర్యలనైనా అడ్డుకుంటామని, ప్రజాస్వామ్యబద్ధంగా తమ నిరసనను వ్యక్తం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తన 24 గంటల దీక్షను విజయవంతం చేసిన హుజూరాబాద్ ప్రజలకు, మహిళలకు మరియు యువతకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మద్దతు తనలో మరింత ధైర్యాన్ని నింపిందని, ఈ స్ఫూర్తితోనే మున్ముందు పోరాటాన్ని నడిపిస్తానని వెల్లడించారు. డంపింగ్ యార్డ్ అంశంపై ప్రభుత్వం మెడలు వంచే వరకు విశ్రమించేది లేదని భీష్మించుకున్నారు. ఈ దీక్షా ముగింపు సభలో పలువురు స్థానిక నాయకులు పాల్గొని డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రసంగించారు. హుజూరాబాద్ వేదికగా ప్రారంభమైన ఈ నిరసన జ్వాల ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# మంగళగిరిలో కొనసాగుతున్న ప్రజాదర్బార్

మెదటి పేజీ తరువాయి



తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని మంత్రి వారికి వివరించారు. ఐటీ రంగంలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. యువత నుంచి వచ్చిన సలహాలను కూడా ఆయన సానుకూలంగా స్వీకరించారు.ప్రజాదర్బార్‌కు వస్తున్న కార్యకర్తలతో కూడా లోకేష్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన వారి శ్రమ వృథా పోదని, కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై వారితో చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నాయకులకు, కార్యకర్తలకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, ఒకే కుటుంబంలా ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ ఆత్మీయ పలకరింపులు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. మంగళగిరి వేదికగా జరుగుతున్న ఈ ప్రజాదర్బార్ కేవలం సమస్యలు వినడానికే పరిమితం కాకుండా, ఫలితాలను కూడా ఇస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒక మంత్రి స్థాయి వ్యక్తి ప్రతిరోజూ ప్రజలను నేరుగా కలవడం వల్ల క్షేత్రస్థాయిలో పాలనపై పట్టు పెరుగుతుందని వారు భావిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించి, ప్రభుత్వ విధానాల్లో అవసరమైన మార్పులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని లోకేష్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే యజమానులని, వారి సేవలో ఉండటం తన బాధ్యతని లోకేష్ పునరుద్ఘాటించారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# గుంతలు లేని రహదారులే లక్ష్యం

**-ప్రజా రవాణాలో ఎలక్ట్రిక్ బస్సులకు సీఎం ప్రాధాన్యం**

**-రవాణా మరియు ఆర్ అండ్ బీ శాఖలపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష**

**-45 వేల కిలోమీటర్ల మేర రోడ్ల పటిష్ఠతకు ప్రత్యేక ప్రణాళికలు**

**-సామాన్యుల కోసం తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణ సౌకర్యాలు**



అమరావతి, ఏప్రిల్ 8 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా రహదారులను గుంతలు లేకుండా అత్యంత పటిష్ఠంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అమరావతి సచివాలయంలో బుధవారం ఆయన రహదారులు, భవనాలు (ఆర్ అండ్ బీ) మరియు రవాణా శాఖల పనితీరుపై సమగ్రమైన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్థ మెరుగుపడితేనే అభివృద్ధి వేగవంతం అవుతుందని, ఈ దిశగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. కేవలం తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా, శాశ్వత ప్రాతిపదికన నాణ్యమైన రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీ పడకూడదని ఈ సందర్భంగా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.రాష్ట్రంలో ఉన్న సుమారు 45 వేల కిలోమీటర్లకు పైగా ఉన్న రహదారుల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం వెల్లడించారు. రహదారుల నిర్మాణంలో భౌగోళిక పరిస్థితులను శాస్త్రీయంగా అధ్యయనం చేసి, వర్షాకాలంలో కూడా దెబ్బతినని విధంగా అధునాతన సాంకేతికతను ఉపయోగించాలని సూచించారు. గుంతలు లేని ప్రయాణం ప్రజల హక్కు అని, ఆ బాధ్యతను అధికారులు విస్మరించకూడదని ఆయన హెచ్చరించారు. గతంలో దెబ్బతిన్న రోడ్ల వల్ల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ఇకపై అటువంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆర్ అండ్ బీ శాఖాధికారులను ఆదేశించారు. నాణ్యత విషయంలో కఠినంగా వ్యవహరించాలని మరియు నిర్ణీత గడువులోగా పనులన్నీ పూర్తి కావాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడంపై కూడా ముఖ్యమంత్రి ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. సామాన్య ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేలా అతి తక్కువ వ్యయానికే ప్రయాణ సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పెరుగుతున్న ఇంధన ధరలను దృష్టిలో ఉంచుకుని, పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ బస్సులను పెద్ద ఎత్తున అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. దీనివల్ల ఆర్టీసీకి నిర్వహణ ఖర్చులు తగ్గడమే కాకుండా, కాలుష్యం కూడా అదుపులో ఉంటుందని

3

# అమరావతిలో వేగంగా భవనాల నిర్మాణం

**-మంత్రి నారాయణ సమీక్ష**

**-పూర్తయిన 4,026 నివాస గృహాలు.. త్వరలోనే ప్రభుత్వానికి అప్పగింత**

**-అమరావతి నిర్మాణ పనులపై ఏజీఐసీఎల్ అధికారులతో చర్చలు**

**-నిర్మాణంలో ఉన్న టవర్ల వద్ద మౌలిక వసతుల కల్పనకు ఆదేశం**



అమరావతి, ఏప్రిల్ 8 (మనప్రజాప్రతినిధి): రాజధాని అమరావతి నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ బుధవారం ఏజీఐసీఎల్ ఎండీ శ్రీనివాస్, ఇంజనీర్లు మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ ప్రతినిధులతో కలిసి నిర్మాణ పనుల పురోగతిపై కీలక సమీక్ష నిర్వహించారు. రాజధానిలో ప్రస్తుతం జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల స్థితిగతులను ఆయన క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు.ఈ సమీక్షలో భాగంగా రాజధానిలో ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్మిస్తున్న నివాస గృహాల గురించి మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇప్పటికే 4,026 హౌసింగ్ యూనిట్ల నిర్మాణం పూర్తి కావడాన్ని ఆయన అభినందించారు.

3

# గుంతలు లేని రహదారులే లక్ష్యం




ఆయన వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాలు మరియు మండల కేంద్రాల మధ్య ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన మౌలిక వసతులపై దృష్టి పెట్టాలని రవాణా శాఖను ఆదేశించారు.రవాణా రంగంలో వినూత్న మార్పులు తీసుకురావడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చేదోడుగా నిలవవచ్చని ముఖ్యమంత్రి అభి ప్రాయపడ్డారు. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు కూడా మెరుగైన బస్సు సౌకర్యాలను విస్తరించాలని సూచించారు. ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. రహదారుల విస్తరణతో పాటు ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి అవసరమైన ఫ్లైఓవర్లు మరియు బైపాస్ రోడ్ల నిర్మాణంపై కూడా ఆయన సమీక్షించారు. డిజిటల్ గవర్నెన్స్ లో భాగంగా రవాణా శాఖ సేవలను మరింత పారదర్శకంగా ప్రజలకు అందించాలని స్పష్టం చేశారు.ఈ అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో పాటు రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేస్తామని మంత్రులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు మరియు చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుపై ఆర్టీసీ అధికారులు ప్రాథమిక నివేదికను సీఎంకు సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్ అండ్ బీ కార్యాలయాలను మరింత చురుగ్గా మార్చాలని, నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని నిర్ణయించారు. చంద్రబాబు నాయుడు గారి ఈ సమీక్షా సమావేశం రాష్ట్ర రహదారుల రూపురేఖలను మార్చే దిశగా ఒక కీలక అడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు

# అమరావతిలో వేగంగా భవనాల నిర్మాణం




మిగిలిన భవనాల నిర్మాణ పనులను కూడా ఈ నెల చివరి నాటికి పూర్తి చేసి, వాటిని ప్రభుత్వానికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నివాస గృహాల విషయంలో నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని, తుది మెరుగులు దిద్దే పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. భవనాల నిర్మాణంతో పాటు వాటి చుట్టుపక్కల మౌలిక సదుపాయాల కల్పనపై మంత్రి నారాయణ కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా పూర్తి కావస్తున్న టవర్ల వద్ద రహదారులు, విద్యుత్ సరఫరా, తాగునీరు మరియు డ్రైనేజీ వ్యవస్థలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. భవనాలు పూర్తయిన వెంటనే అవి వినియోగంలోకి రావాలంటే పరిసర ప్రాంతాల అభివృద్ధి కూడా అంతే వేగంగా జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల నాణ్యతను పర్యవేక్షించాలని మరియు ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు.అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెంచేందుకు కాంట్రాక్టింగ్ ఏజెన్సీలకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. నిధుల కొరత లేకుండా చూస్తామని, అయితే పనుల్లో జాప్యాన్ని మాత్రం సహించేది లేదని ఆయన హెచ్చరించారు. గడువులోగా భవనాలను ప్రభుత్వానికి అప్పగించడం ద్వారా పరిపాలన మరింత సౌకర్యవంతంగా మారుతుందని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో అమరావతిని ఆర్థిక హబ్‌గా మార్చేలా ప్రతి ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యల పట్ల రాజధాని ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఏజీఐసీఎల్ అధికారులు నిర్మాణ దశల్లో ఉన్న పెండింగ్ పనుల వివరాలను మంత్రికి వివరించారు. ఎప్పటికప్పుడు తాము ఎదుర్కొంటున్న సవాళ్లను మంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన వాటికి తక్షణ పరిష్కార మార్గాలను సూచించారు. రాజధాని నగరం రూపుదిద్దుకుంటున్న తీరును ప్రజలకు వివరించేలా ఎప్పటికప్పుడు ప్రగతి నివేదికలను సిద్ధం చేయాలని మంత్రి కోరారు. అమరావతి పునర్నిర్మాణంలో ఇది ఒక కీలక ఘట్టమని, రాబోయే రోజుల్లో మరిన్ని భారీ కట్టడాల నిర్మాణాలు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. ఈ వేగవంతమైన చర్యలు రాష్ట్ర రాజధాని అభివృద్ధికి ఊతమిస్తాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# పశ్చిమాసియాలో శాంతి బాట

-అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని స్వాగతించిన భారత్
-రెండు వారాల కాల్పుల విరమణపై విదేశాంగ శాఖ హర్షం
-ప్రపంచ ఇంధన సరఫరా, వాణిజ్య వ్యవస్థల పునరుద్ధరణకు అవకాశం
-హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై స్పష్టత



న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (మనప్రజాప్రతినిధి): అమెరికా మరియు ఇరాన్ దేశాల మధ్య కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారతదేశం అధికారికంగా స్వాగతించింది. పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గి, ఈ తాత్కాలిక ఒప్పందం శాశ్వత శాంతికి దారి తీస్తుందని భారత్ ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ న్యూఢిల్లీలో ఒక ప్రత్యేక ప్రకటనను విడుదల చేస్తూ, దౌత్యపరమైన చర్చల ద్వారానే సంక్లిష్ట సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పునరుద్ఘాటించింది. అంతర్జాతీయ సమాజం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ పరిణామం ప్రపంచ శాంతికి శుభసూచకమని భారత ప్రభుత్వం అభిప్రాయపడింది.గత కొంతకాలంగా కొనసాగుతున్న ఈ యుద్ధ వాతావరణం వల్ల పశ్చిమాసియా ప్రాంతంలో నివసిస్తున్న సామాన్య ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారని విదేశాంగ శాఖ ఆవేదన వ్యక్తం చేసింది. నిత్యావసర వస్తువుల కొరతతో పాటు ప్రాణ, ఆస్తి నష్టం సంభవించడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, కాల్పుల విరమణ వల్ల మానవతా దృక్పథంతో సహాయక చర్యలు చేపట్టడానికి వీలవుతుందని పేర్కొంది. యుద్ధం ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం కాదని, కేవలం చర్చలు మరియు పరస్పర సంప్రదింపుల ద్వారానే దేశాల మధ్య సామరస్యం పెంపొందుతుందని భారత్ మరోసారి ప్రపంచ వేదికపై తన గళాన్ని వినిపించింది. ఈ సంఘర్షణల ప్రభావం కేవలం ఆ దేశాలకే పరిమితం కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని భారత్ విశ్లేషించింది. ముఖ్యంగా ప్రపంచ ఇంధన సరఫరా గొలుసులో ఏర్పడిన ఆటంకాల వల్ల అనేక దేశాల్లో చమురు ధరలు పెరిగి ఆర్థిక ఒత్తిడికి దారితీశాయని గుర్తు చేసింది. అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థల్లో ఏర్పడిన అంతరాయం వల్ల రవాణా ఖర్చులు పెరిగి ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణంపై ప్రభావం పడిందని విదేశాంగ శాఖ తెలిపింది. తాజా ఒప్పందం వల్ల ఇంధన మార్కెట్లు తిరిగి స్థిరపడతాయని మరియు వాణిజ్య కార్యకలాపాలు యధావిధిగా కొనసాగుతాయని భారత్ విశ్వసిస్తోంది.అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి రక్షణ గురించి భారత్ తన ప్రకటనలో ప్రత్యేకంగా ప్రస్తావించింది. ప్రపంచ చమురు రవాణాలో అత్యధిక భాగం ఈ జలసంధి గుండానే జరుగుతుంది కాబట్టి, నౌకల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు ఉండకూడదని స్పష్టం చేసింది. సముద్ర మార్గాల్లో భద్రత కల్పించడం వల్ల అంతర్జాతీయ నౌకాయాన రంగంపై నమ్మకం పెరుగుతుందని, ఇది అన్ని దేశాల ఆర్థిక ప్రయోజనాలకు అవసరమని పేర్కొంది. భారతీయ వాణిజ్య నౌకల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాంతంలో శాంతి నెలకొనడం భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమని వెల్లడించింది. పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పడానికి కృషి చేసిన మధ్యవర్తుల ప్రయత్నాలను భారత్ ఈ సందర్భంగా అభినందించింది. ఉద్రిక్తతలు తగ్గించడం ద్వారా అంతర్జాతీయ సంబంధాలు మెరుగుపడతాయని, ఇది ప్రపంచ సుస్థిరతకు దోహదపడుతుందని స్పష్టం చేసింది. భవిష్యత్తులో కూడా ఇరు దేశాలు సంయమనం పాటిస్తూ శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయాలని భారత్ కోరింది. యుద్ధ మేఘాలు తొలగిపోవడం వల్ల ప్రపంచ ఆర్థిక మార్కెట్లు సానుకూలంగా స్పందిస్తాయని, తద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఉపశమనం లభిస్తుందని ఆర్థిక మరియు దౌత్య నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# మతపరమైన మూఢనమ్మకాలపై న్యాయసమీక్

-సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
-ఆచారాలను ప్రశ్నించే హక్కు న్యాయస్థానాలకు ఉంది
-కేంద్రం వాదనను తిరస్కరించిన తొమ్మిది మంది సభ్యుల ధర్మాసనం
-రాజ్యాంగబద్ధత, ప్రజారోగ్యం ప్రాతిపదికన విచారణ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (మనప్రజాప్రతినిధి):మతాల్లో కొన సాగుతున్న మూఢవిశ్వాసాలను ఎత్తిచూపే మరియు వాటిపై న్యాయపరమైన తీర్పును వెల్లడించే పూర్తి అధికారం న్యాయస్థానాలకు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశంపై ఉన్న ఆంక్షల కేసు విచారణ సందర్భంగా ఈ ఆసక్తికర వ్యాఖ్యలు వెలువడ్డాయి. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసును విచారిస్తుండగా, మతపరమైన ఆచారాలపై సెక్యులర్ కోర్టులు జోక్యం చేసుకోవడం సరైనది కాదని కేంద్రం చేసిన వాదనను ధర్మాసనం తోసిపుచ్చింది. న్యాయమూర్తులు కేవలం న్యాయశాస్త్రంలో నిపుణులే కానీ మతపరమైన అంశాల్లో కాదన్న కేంద్రం అభిప్రాయంతో కోర్టు ఏకీభవించలేదు.కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ, మతాల్లోని మూఢనమ్మకాలపై నిర్ణయం తీసుకునే అధికారం రాజ్యాంగంలోని ఆర్టికల్ 25(2)(బీ) ప్రకారం కేవలం చట్టసభలకే ఉంటుందని పేర్కొన్నారు. ఒక ఆచారం మూఢనమ్మకమని భావిస్తే దాన్ని చట్టం ద్వారా సంస్కరించాలే తప్ప, కోర్టులు ఆ విషయంలో తీర్పులు ఇవ్వలేవని ఆయన వాదించారు. మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో క్షుద్ర విద్యల నిరోధక చట్టాలు ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ, ఇటువంటి అంశాలు ప్రజాక్షేమం కోణంలో చట్టసభల పరిధిలోకి వస్తాయని వివరించారు. కోర్టుల్లో మత నిష్ణాతులు ఉండరు కాబట్టి, మతపరమైన ప్రక్రియలను మూఢనమ్మకాలుగా వర్గీకరించే అర్హత కోర్టులకు లేదని తుషార్ మెహతా తన వాదనలను బలంగా వినిపించారు. సొలిసిటర్ జనరల్ వాదనలపై జస్టిస్ అమానుల్లా తీవ్రంగా స్పందిస్తూ, చట్టసభలు తీర్మానించిన అంశమే తుది నిర్ణయం కాదని స్పష్టం చేశారు. ఒక మతపరమైన విధానం ఎంతవరకు మూఢనమ్మకమో నిర్ణయించే హక్కు న్యాయస్థానానికి ఉందని, అది కచ్చితంగా కోర్టు పరిధిలోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. కేవలం చట్టసభలు చేసే సంస్కరణల కోసం వేచి చూడాల్సిన అవసరం లేదని, రాజ్యాంగ విలువల దృష్ట్యా కోర్టులు జోక్యం చేసుకోవచ్చని ధర్మాసనం అభిప్రాయపడింది. విభిన్న మతాలు మరియు విశ్వాసాలు ఉన్న మన దేశంలో, ప్రతి ఆచారాన్ని రాజ్యాంగబద్ధమైన కోణంలో సమీక్షించాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తులు ఈ సందర్భంగా గుర్తు చేశారు.మరో న్యాయమూర్తి జస్టిస్ బాగ్చీ స్పందిస్తూ, క్షుద్రవిద్య వంటివి మతంలో భాగమని ఎవరైనా వాదిస్తే, వాటిని మూఢనమ్మకాలుగా పరిగణించకూడదా అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం ప్రజల ఆరోగ్యం, నైతికత మరియు క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అటువంటి ఆచారాలను నిషేధించే అధికారం కోర్టులకు ఉంటుందని ఆయన వివరించారు. దీనికి సొలిసిటర్ జనరల్ స్పందిస్తూ, ఒకవేళ ఆ అంశం ప్రజారోగ్యం లేదా నైతికత పరిధిలోకి వస్తే న్యాయ సమీక్ష చేయవచ్చు కానీ, కేవలం అది మూఢనమ్మకం అన్న ప్రాతిపదికన విచారించకూడదని పునరుద్ఘాటించారు. మతపరమైన ఆచరణలను ఆయా మతతత్వ కోణంలోనే చూడాలని జస్టిస్ నాగరత్న కూడా ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ విచారణలో విభిన్న మతాల ఆచారాలు, నాగాలాండ్ వంటి ప్రాంతాల్లో ఉన్న ప్రత్యేక సంప్రదాయాలను కోర్టు చర్చకు తెచ్చింది. ఒక మతానికి చెందిన అభిప్రాయాలను మరొకరికి ఆపాదించకుండా, ఆ మతానికి ఉన్న ప్రాముఖ్యతను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం పేర్కొంది. శబరిమల కేసు విచారణ రెండో రోజున జరిగిన ఈ వాదోపవాదాలు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. మతం మరియు రాజ్యాంగం మధ్య ఉన్న సమతుల్యతను కాపాడటంలో న్యాయస్థానాల పాత్ర ఏమిటన్నది ఈ తీర్పు ద్వారా వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ కేసు విచారణను ధర్మాసనం తదుపరి తేదీకి వాయిదా వేసింది.

# జాతీయ రహదారి పక్కన ఉన్న వెల్డింగ్ షాప్ లో పొల్యూషన్ ట్యాంకర్ లో హెయిర్ నిండడం తో ఈ ప్రమాదం

మునిపల్లి మండల // (మన ప్రజా ప్రతినిధి):సంగారెడ్డి జిల్లా మునిపల్లి (మం) బుదేరా చౌరస్తా వద్ద వెల్డింగ్ చేస్తుండగా పేలిన పొల్యూషన్ ట్యాంకర్ ఈ ప్రమాదంలో వెల్డింగ్ చేస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు జాతీయ రహదారి పక్కన ఉన్న వెల్డింగ్ షాప్ లో పొల్యూషన్ ట్యాంకర్ లో హెయిర్ నిండడం తో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు మరియు ఎల్.ఎన్.టి సిబ్బంది.



# ఏబిఎన్ న్యూస్ స్టేట్ బ్యూరోను పరామర్శించిన ఎమ్మెల్యే డా.పల్లా

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,జనగామ నియోజకవర్గం, లింగాల ఘన్‌పూర్ మండలం కిష్టగూడెం గ్రామానికి చెందిన (ABN) న్యూస్ స్టేట్ బ్యూరో మోర్తాల నర్సింగరావు తండ్రి మోర్తాల సోమాజీ సంవత్సరిక కార్యక్రమంలో బుధవారం జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి. పాల్గొన్నారు.ఈ సందర్భంగా సోమాజీ చిత్ర పటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.



# నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్




మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మంద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. నగరంలో సరైన నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైన్ స్నాచింగ్ వంటి నేరాలు పాల్పడి తప్పించుకునేందుకు నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ముమ్మర తనిఖీ చెప్పటారు. సరైన నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ వద్ద వాహనదారులకు 14 వేల రూపాయలు, రాంగ్/ అపోజిట్ డ్రైవింగ్ చేస్తున్న వాహనాలకు 17 వందల రూపాయలు వరకు జరిమానా విధించి, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, సరైన నెంబర్ ప్లేట్లు తెచ్చుకొని అమర్చిన వాహనాలకు వెసులుబాటు కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలు నిలపడం ద్వారానే జరుగుతున్నాయని, అదేవిదంగా మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, రోడ్లపై తిరిగే వాహనాలకు తప్పనిసరిగా అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ప్రతీ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. పెండింగ్ ఛానళ్లు చెల్లించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు తీసుకుంటున్న ట్రాఫిక్ నిబంధనలకు ప్రజలు సహకరించాలని కోరారు.

# పేదల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం

మనప్రజాప్రతినిధి// దినపత్రిక,బచ్చన్నపేట,జనగామ:జనగామనియోజకవర్గం,బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదల పాలిట వరాలు అని జననేత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు.జనగామ నియోజకవర్గం,బచ్చన్నపేటమండలం,కొన్నెగ్రామానికిచెందినచల్లాసంధ్యారాణికి అరవై వేలు,పులి పద్మ పదహారు వేల రూపాయలు మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్,నర్మెట్ట మండల కేంద్రంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇస్మాయిల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లా మహేందర్,కొన్నె గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్ధ రాములు,మాజీ సర్పంచ్ బైరగోని అంజయ్య,మాజీ ఎంపీటీసీ భూపాల్ రెడ్డి,శారాబ్ మధు,గొల్లపల్లి భానుచందర్, కొట్టే రాజశేఖర్,సోషల్ మీడియా కొంక కనకరాజు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# సమ్మర్ కిట్లను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా:ట్రాఫిక్ విధులను నిర్వర్తించే అధికారులు,సిబ్బంది వేసవికాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలికొత్తగూడెం ట్రాఫిక్ సిబ్బందికిఎండాకాలంలో ట్రాఫిక్ విధులను నిర్వర్తించే ట్రాఫిక్ సిబ్బంది ఎండ వేడిమి నుండి సరైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు.బుధవారం ఎస్పీ కార్యాలయంలో కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు ,సిబ్బందికి ఎస్పీ రోహిత్ రాజు సమ్మర్ కిట్లను పంపిణీ చేశారు.ఒక రౌండ్ టోపీ,కళ్ళజోడు,ఒక వాటర్ బాటిల్,30 ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు,60 మాస్క్ లు కలిగిన కిట్లను ఎస్పీ అందజేశారు.ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరు గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లపై విధులు నిర్వర్తించేటప్పుడు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే విధంగా ఈ కిట్లను అందజేయడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. విధుల పరంగానైనా ,వ్యక్తిగతంగానైనా ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఎండ వేడిమి నుండి ఎప్పటికప్పుడు తమను తాము సంరక్షించుకోవాలంటే ఎక్కువగా నీళ్లు త్రాగాలని సూచించారు.ట్రాఫిక్ రూల్స్ పై నిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకై భాధ్యతగా విధులు నిర్వరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్,సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడు లు సామాగ్రి పంపిణీ కార్యక్రమం



గరిడేపల్లి( మన ప్రజాప్రతినిధి దినపత్రిక )లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన వీరాా పొనుగోడు పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, స్టేషనరీ సామగ్రి మరియు పెన్నులు క్లబ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్ వారి ఆర్థిక సహకారం తో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గుండ్రెడ్డి సైదిరెడ్డి, కందిబండ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవసరమైన సౌకర్యాలను కల్పించడం లయన్స్ క్లబ్ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెవ్వవెంకటరెడ్డి ఉపాధ్యాయులు బసవకోటేశ్వరరావు సందీప్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల, జనగామ:జనగామనియోజకవర్గం,కొమురవెల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు.పేదల సంక్షేమం,వారి జీవన ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు .అలాగే,గ్రామ అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని,ముఖ్యంగా గృహ నిర్మాణ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపనున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు ప్రభుత్వంపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దైవభక్తి చాటుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిమ్మ సిద్ధులు

మనప్రజాప్రతినిధి//దినపత్రిక,చేర్యాల,జనగామనియోజకవర్గం:జనగామనియోజకవర్గం,చ్చన్నపేటమండలం,రామచంద్రపురం, గ్రామ శ్రీశివసీతారామాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీమతి చిమ్మ బాలమ్మ కీర్తిశేషులు రాములు దంపతుల కోడలు కుమారుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిమ్మ మంజుల సిద్ధులు దంపతులు వారి కూతుళ్లు కుమారుడు చిమ్మ రాధిక చిమ్మ రామ్ చరణ్ చిమ్మ నందు రామచంద్రాపురం గ్రామ శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయమునకు పదకొండు వేల నూట పదహారు రూపాయలు విరాళము అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి గుడి పునర్మాణానికి తన వంతు విరాళం అందించడం ఎంతో సంతోషంగా ఉందని,ఆ దేవుడి కృపా గ్రామ ప్రజలపై ఉండాలని వేడుకుంటున్నట్లు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో బక్కెర సిద్దయ్య,ఆముదాల మల్లారెడ్డి,సుంకె కనకయ్య,నర్మెట చంద్రమౌళి,నర్మేట పరశురాములు,పైస నాగరాజు,నర్మెట ఆంజనేయులు,కొన్నే బాలరాజు,పులిగిల్ల విశ్వనాథం,బింగి ఐలయ్య,చిక్కల్ల అశోక్, చిమ్మా అనిల్,బుల్లె అనిల్,ఒగ్గు ప్రవీణ్,నర్మెట సహర్ష్,తదితరులు పాల్గొన్నారు



# ఆటిపాముల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



సదాశివపేట మండల్ రిపోర్టర్ ఏప్రిల్ 8 //(మన ప్రజా ప్రతినిధి ):సదాశివపేట పట్టణానికి చెందిన ఆటిపాముల సత్యలక్ష్మి క్రిష్ణ దంపతుల కుమారుడైనా భరత్ చందనల వివాహ మహోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల నడుమ స్థానిక బసవ సేవాసదన్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. ఆటిపాముల కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, నూతన దాంపత్య జీవితాన్ని సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ, వివాహం అనేది రెండు మనసులకే కాకుండా రెండు కుటుంబాల కలయిక అని పేర్కొన్నారు. ఇలాంటి శుభకార్యాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. కుటుంబ బంధాలు, సాంప్రదాయ విలువలు సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీకాంత్ (బుట్ట), వెంకన్నబాబు (లడ్డు), నల్ల సాయి, ప్రేమ్, శ్రవణ్ అఖిల్, సోమ శంకర్ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో చలివేంద్రాన్ని ప్రారంభించిన డీఎస్పీ నాగేంద్రచారి




మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల ఏప్రిల్, 08:వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినంద నీయమని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద మార్కండేయ ఫార్మసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో పాద చారులకు, ప్రయాణికులకు తాగునీరు అందించాలనే సత్సంకల్పంతో మార్కండేయ ఫార్మసీ వారు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. సమాజంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని జరగాలని, ఇతర సంస్థలు కూడా స్పందించి ప్రజలకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఎస్పీ సూచించారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయాల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కోరారు.కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ ఎన్, శ్రీనివాస్ మార్కండేయ ఫార్మసీ సభ్యులుస్థానిక ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు